క్లుప్తంగా

అర్హులందరికీ పథకాల ఫలాలు



సిబ్బందితో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్

వి.కోట: అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు దరికి చేరేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం మండలంలోని ముదరందొడ్డి గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వివిధ రిజిస్టర్లు, స్పందన దరఖాస్తులు, సీఎల్ ఎంట్రీలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. వైఎస్సార్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న లబ్ధిదారులు త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రెడ్డి, నాయకులు రాధాకృష్ణ, సెట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భరత్‌ను దీవించండి



మహిళలకు చీరలు అందజేస్తున్న దుర్గ

కుప్పం: అందరికీ ఆప్తుడిగా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్సీ భరత్‌ను మహిళలు మీ ఇంటి బిడ్డగా దీవించాలని భరత్ భార్య దుర్గ కోరారు. బుధవారం మున్సిపాలిటీ 7వ వార్డు వడ్డిపల్లెలో ఆమె పర్యటించారు. ఇంటింటికీ వెళ్లారు. సారె కింద మహిళలకు చీర, పసుపు-కుంకుమను అందజేసి మాట్లాడారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఇస్తున్న సారెను స్వీకరించి తన భర్తను రాబోవు ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఆమె అభ్యర్థించారు. ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తారన్నారు.

మున్సిపాలిటీలో ఫిర్యాదుల విభాగం ఏర్పాటు

పలమనేరు: మున్సిపాలిటీలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం చైర్‌పర్సన్ చాముండేశ్వరి ఆదేశాల మేరకు ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలోని సమస్యలపై ప్రజలు 08579-252217 నంబరుకు ఫోన్‌చేసి చెప్పాలని కోరారు.

జెడ్పీ నిధులతో బోర్లు మంజూరు

సోమల: జెడ్పీ నిధులతో రెండు బోర్లు మంజూరు చేశారని జెడ్పీటీసీ అమాస కుసుమ, ఎంపీపీ ఈశ్వరయ్య బుధవారం తెలిపారు. కొన్ని రోజుల క్రితం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మండలంలో పర్యటించారు.సోమల, పెద్ద ఉప్పరపల్లె పంచాయతీలలో నూతనంగా నిర్మిస్తున్న షాదీమహల్స్ వద్ద తాగునీటి ఇబ్బంది ఉందని ముస్లింలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన జెడ్పీ నిధులు ఒక్కో షాదీమహల్ రూ.4 లక్షల చొప్పున మంజూరు చేయించారని తెలిపారు.

కులగణనతో అర్హులకు మేలు

పలమనేరు : త్వరలో నిర్వహించనున్న కులగణనపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కిరణ్‌కుమార్ నిర్వహించారు. కౌన్సిలర్ మండీసుధా మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పటిష్టంగా అర్హులకు అందాలంటే వాస్తవమైన సమాచారం ప్రభుత్వానికి చేరాల్సి ఉందన్నారు. కులగణనతో ఆయా కులాల ప్రస్తుత జీవన, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయన్నారు. కొన్ని కులాలు ఒక్కో ప్రాంతంలో ఓసీగా, మరో ప్రాంతంలో బీసీలుగా ఉన్నాయన్నారు. కులగణనతో భవిష్యత్తులో అర్హులకు మేలు చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఈ సర్వేకు పూనుకున్నట్టు చెప్పారు. దీనిపై ఎలాంటి అపోహలు అవసరం లేదని, ఇళ్ల వద్దకు వచ్చే వలంటీర్లకు సహకరించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు జాఫర్, కోదండరామయ్య, రహీంఖాన్, రవి, షబీర్, కుమార్, కుల సంఘాల నేతలు, ఎన్‌జీఓలు పాల్గొన్నారు.

ఎస్వీయూ జట్టుకు కుప్పం విద్యార్థిని ఎంపిక



మౌనికను అభినందిస్తున్న అధ్యాపక బృందం

కుప్పం: సౌత్ జోన్ ఖో-ఖో పోటీలకు సంబంధించి ఎస్వీయూ ప్రకటించిన జట్టుకు తమ కళాశాల విద్యార్థిని మౌనిక ఎంపికైందని కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి తెలిపారు. బీకాం రెండవ సంవత్సరం చదువుతున్న మౌనిక తిరుపతిలో నిర్వహించిన సెలెక్షన్స్‌లో ప్రతిభ చాటి ఎస్వీయూ జట్టుకు ఎంపికైందని చెప్పారు. మౌనికను కళాశాల చైర్‌పర్సన్ శాంత, అధ్యాపకులు అభినందించారు.

అనాథకు అంత్యక్రియలు

శాంతిపురం: ఒంటరిగా జీవిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తికి స్థానికులు అంత్యక్రియలు నిర్వహించారు. తమిళనాడుకు చెందిన రంగరాజన్ (70) 30 ఏళ్ల క్రితం ఇక్కడికి వచ్చాడు. స్థానికంగా హోటళ్లలో వంటవాడిగా పని చేస్తూ జీవించేవాడు. అతడికి స్థానికులు ఆధార్, రేషన్ కార్డు, తర్వాత వృద్ధాప్య పింఛను ఇప్పించారు. కొంత కాలంగా గ్రామ సచివాలయ వరండాలో ఉంటున్న ఆయన మంగళవారం అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లి వచ్చాడు. రాత్రి వరండాలో పడుకున్న అతను ఉదయం ఎంతకూ లేవపోవడంతో మృతి చెందినట్టు గుర్తించారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ మృతుడి అంత్యక్రియలకు రూ.10 వేలు సాయం చేశారు. వైస్ ఎంపీపీ పట్టాభి, సర్పంచ్ చంగమరాజు, వైస్ సర్పంచ్ ఎండి బాబు, పలువురు నాయకులు, సచివాలయ సిబ్బంది అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

జయహో అంబేడ్కర్



చౌడేపల్లె: ఎస్సీ బాలుర వసతి గృహంలో..



సోమలలో



రొంపిచెర్ల : బస్టాండ్ వద్ద..

పుంగనూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి పురస్కరించుకుని బుధవారం ఆయన విగ్రహానికి దళిత నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎం.శంకరప్ప, అశోక్, నరసింహులు, శ్రీనివాసులు, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బ్యాంకు రెడ్డెప్ప, విశ్రాంత ఎంపీడీఓ మునిక్రిష్ణయ్య, శంకరప్ప, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, శ్రీనివాసులు, యోగానంద, కృష్ణమూర్తి, గంగాధర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: స్థానిక గాంధీ సర్కిల్ వద్ద ఎంఆర్‌పీఎస్ నేతలు మాటూరి మురళి, రామనాథం, ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ ఈశ్వరయ్య, సింగిల్‌విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అసమానతలను తొలగించడానికి అంబేడ్కర్ చేసిన కృషిని కొనియాడారు. అనంతరం అన్నదానం చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, మొగిలీశ్వరయ్య, వెంకటరామయ్య, తాతమల్లయ్య, రమణ, వీ.రమణ, పీఎల్ఆర్ రాజారెడ్డి, చెంగ్రాయప్ప, శివమణి, ఏపీఓ దినకర్ బాబు, జేఈ రెడ్డెప్ప, స్థానిక ఎస్‌కేవీస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీనివాస ప్రైవేటు డిగ్రీ కళాశాల విదార్థులు పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: స్థానిక అంబేడ్కర్ భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించారు. ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, సర్పంచులు ఉషారాణి, మనోహర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, సీతాపతి, గిరిధర్‌రెడ్డి, రామచంద్రయ్య, ప్రభాకర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

106 రామిరెడ్డిగారిపల్లెలో..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని 106 రామిరెడ్డిగారిపల్లె దళితవాడలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, గురుస్వామి నారాయణ,మునిరత్నం, జెడి నారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ ఇబ్రహీంఖాన్, ప్రజా సంఘాల నాయకులు ధనంజయ, సుభాష్, రఘునాథ్, నారాయణస్వామి, సురేషా, మీనాక్షి, ఓబులేసు, చంద్రశేఖర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే నాగిరెడ్డిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో హెచ్‌ఎం బాబు రెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, మాల మహానాడు మండల శాఖ అధ్యక్షుడు మంజునాథ్, మాల మహానాడు నాయకులు అమరనారాయణ, రాయలసీమ జోన్ అధ్యక్షుడు సుబ్రమణ్యం, తిప్పయ్య, మునిరత్నం, వెంకటేష్, ఎంఆర్పీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సదుం: నివాళులు అర్పిస్తున్న నాయకులు



పులిచెర్ల : 106 రామిరెడ్డిగారిపల్లె దళితవాడలో



పెద్దపంజాణి: నాగిరెడ్డిపల్లె స్కూల్‌లో..

కుప్పం నియోజక వర్గం



నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుధీర్



రామకుప్పంలో..



శాంతిపురం : మండల సచివాలయం వద్ద..

కుప్పం: స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను ప్రస్తుతించారు. కౌన్సిలర్లు గణపతి, రాజ్ కుమార్, మోహన్ రామ్, అరవింద్, ఎంఆర్ సురేష్, నారాజ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, దళిత సంఘాల నేతలు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబు రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, పార్టీ కో- కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ దిలీప్, దళిత సంఘాల నేతలు గోవిందప్ప, జయప్ప, సతీష్, వెంకటేశు, అధికారులు పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: మండల సచివాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ శ్రీనివాసులు, ఎంపీడీఓ హేమమాలిని, తహసీల్దార్ కౌలేష్, వైస్ ఎంపీపీ పట్టాభి, ఈఓపీఆర్డీ ఈశ్వరన్, ఏపీఓ గ్రీటా పాల్గొన్నారు. అలాగే, స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి, విగ్రహానికి మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళులు అర్పించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సుమన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు



మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన శాఖాధికారి

చౌడేపల్లె: మామిడి రైతులు పూత దశనుంచే యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా ఉద్యానవన శాఖాధికారి మధుసూదనరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పుంగనూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతు భరోసా సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. మామిడి తోటల సస్యరక్షణ, పూత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రాజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. మామిడి పూతదశ మొదలు కానుందని, పూత ఒకేసారి రావడానికి రైతులు మల్టీకే10 గ్రాములు, అర్కా మ్యాంగో స్పెషల్ 5గ్రాములు ద్రావణాన్ని ఒక లీటరు నీటిలో కలిపి మామిడి చెట్లకు పిచికారీ చేయాలన్నారు. తేనె మంచు పురుగు, బూడిద తెగులు, మసి రోగం నివారణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్, శాస్త్రవేత్త డాక్టర్ సందీప్ నాయక్, ఉద్యానవన అధికారులు సంతోషి కుమారి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో కబడ్డీ టోర్నీ విజయవంతం



మాట్లాడుతున్న కిషోర్‌బాబు, పక్కన కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర

చౌడేపల్లె: రాష్ట్ర స్థాయి అండర్-17 బాలుర, బాలికల కబడ్డీ టోర్నమెంట్‌ను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని వైఎస్సార్ సీపీ చిత్తూరు, రాజంపేట పార్లమెంట్ విభాగం యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఎంపీపీ రామమూర్తి, హెచ్‌ఎం నాగరాజారెడ్డి, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తోడ్పాటు, దాతల సహకారం గొప్పదన్నారు. పోటీల నిర్వహణకు దాతల నుంచి రూ.8.59 లక్షలు సమకూరాయన్నారు. ఈ పోటీలకు రూ.9.68 లక్షల ఖర్చు అయిందని జమాఖర్చులను ఆడిట్ చేసినట్టు చెప్పారు., మిగిలిన నగదును పూర్వ విద్యార్థుల సహకారంతో చెల్లించనున్నట్టు చెప్పారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా తనపై బురద చల్లడం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవదానం, మురళి, రాజేంద్ర, వెంకటేష్, సర్పంచ్ వరుణ్ భరత్, పూర్వ విద్యార్థులు పిల్లారి జీవన్, లీలా కుమార్, మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సదుం: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈవీఎంలు, వీవీ ప్యాట్లపై అధికారులు బుధవారం అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో వాటి పని తీరుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు వేసే విధానాన్ని వివరించారు. మండల ప్రత్యేకాధికారి, డీఈ రమణ, తహసీల్దార్ చంద్రశేఖర్, డీటీ కుమార్, ఏఈ వినోద్, ఎంఈఓ-2 దామోదర, సర్పంచ్ ఉషారాణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, షబ్బీర్, అంజాద్, కాలేషా పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీపీ

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని ఎర్రపాపిరెడ్డిగారిపల్లెకు చెందిన మస్తాన్ అంత్యక్రియల నిమిత్తం అతడి కుటుంబానికి వైఎస్సార్ బీమా కింద రూ.10వేలు, అటవీశాఖ నుంచి రూ.10వేలు ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. మంగళవారం ఏనుగుదాడిలో మస్తాన్ మృతి చెందడం విదితమే. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నాద మునిరెడ్డి, ఫారెస్టు సిబ్బంది కుప్పుస్వామి నాయక్ పాల్గొన్నారు.

దాసనంపల్లెలో..



పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట పంచాయతీ దాసనంపల్లెకు చెందిన ఆలేటి రామకృష్ణ సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ సాయంగా ఆయన కుటుంబానికి మంజూరు చేసిన బీమా నగదు పదివేల రూపాయలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సలహాదారు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి మృతుని భార్య సరస్వతమ్మకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకు లు వెంకటరెడ్డి, మంజునాథరెడ్డి, రవికుమార్ రెడ్డి, బాలసుబ్రమణ్యం రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విగ్రహావిష్కరణ

శాంతిపురం: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా కెనమాకులపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ దివంగత ఎద్దులపల్లె వెంకటస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు మండల వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి తెలిపారు. బడుగుమాకులపల్లె సంత ఏర్పాటుకు కారణమైన నాయకుడి విగ్రహాన్ని సంత ప్రాంతంలోనే మంత్రి గురువారం ఉదయం 9.30కి మంత్రి ఆవిష్కరిస్తారని చెప్పారు.

పంటలను పరిశీలించిన డీఏఓ



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

పలమనేరు: కరువు ప్రకటిత పలమనేరు మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ బుధవారం పర్యటించారు. కొలమాసనపల్లె, మొరం పంచాయతీల్లో వర్షానికి దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. గుండ్లపల్లెలో వేరుశనగ దిగుబడి తగ్గడానికి కారణాలేమిటో రైతుల ద్వారా తెలుసుకున్నారు. గొల్లపల్లెలో ఆర్‌బీకే ద్వారా సాగుతున్న ఈ-పంట నమోదును పరిశీలించారు. ఇటీవల ఈ ప్రాంతంలో భారీ వర్షాలు లేకున్నా గాలి కారణంగా నేలవాలిన వరిపంటను నక్కపల్లె వద్ద గమనించారు. వరిమడిలో నీరు లేని కారణంగా పెద్దగా నష్టం వాటిల్లే అవకాశం ఉండదన్నారు. నేలవాలిన వరిపంటకు రైతులు 5శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు. టమాట తెగుళ్ల గురించి రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో స్థానిక ఏడీ అన్నపూర్ణదేవి, వ్యవసాయాధికారిణి సంధ్య, ఆర్‌బీకేల సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రబీ ఈ-క్రాప్ బుకింగ్ త్వరగా పూర్తి చేయాలి

గంగవరం: క్షేత్రస్థాయిలో పంటలపై రబీ ఈ-క్రాప్ బుకింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఆర్‌బీకే సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని కొత్తపల్లె, జీడిమాకులపల్లెలో ఏడీఏ శివకుమార్‌తో కలిసి రైతు భరోసా కేంద్రాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. రైతులకు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆర్‌బీకే సిబ్బందికి సూచించారు. రైతులు సాగు చేసిన ప్రతి పంటనూ ఈ-క్రాప్ నమోదు చేయాలన్నారు. తుపాను మూలాన ఎక్కడైనా పంట నష్టం వాటిల్లి ఉంటే అధికారులకు తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఏఓ హేమలత, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

స్కూళ్లను తనిఖీ చేసిన డీఈఓ



సోమల: సూరయ్యగారిపల్లె పాఠశాలలో పరీక్షలను పరిశీలిస్తున్న డీఈఓ విజయేంద్రరావు

సోమల: మండలంలోని సూరయ్యగారిపల్లె ఉన్నత పాఠశాలను డీఈఓ విజయేంద్రరావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్‌లో నిర్వహిస్తున్న సమ్మేటివ్-1 పరీక్షను ఆయన పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం పాఠశాల నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నిరంజన్ రెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.


పుంగనూరులో..

పుంగనూరు: పట్టణంలోని ఎంఆర్‌సీ కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం డీఈఓ విజయేంద్రరావు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం, నాడు-నేడు పనులు ఇత్యాది వాటిపై ఆయన ఎంఈవో చంద్రశేఖర్ రెడ్డితో చర్చించారు. పాఠశాలల్లో మెరుగైన బోధన, అధికశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలనిద ఆదేశించారు.


కల్లూరులో..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6, 8, 10వ తరగతుల విద్యార్థులు రాస్తున్న మొదటి సంగ్రహణాత్మక పరీక్షలను జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ, కొత్త విద్యావిధానంలో విద్యార్థులు ప్రశ్నపత్రాలను సమగ్రంగా చదివి సమాధానాలు రాయాలన్నారు. అనంతరం చల్లావారిపల్లె ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల పాఠ్య పుస్తకాలను, నోట్ బుక్స్‌ను పరిశీలించారు. హెచ్‌ఎం శ్రీవాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


అభివృద్ధి, సంక్షేమాన్ని చాటిచెబుదాం



చౌడేపల్లె : కాగతిలో..



వి.కోట : పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ యువరాజు



పుంగనూరు: నానబాలవీధిలో..

చౌడేపల్లె: నాలుగున్నరేళ్లలో ప్రతి ఇంటికీ అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి చాటి చెప్పి మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరాలని పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు అన్నారు. బుధవారం కాగతి సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రగతి బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిణమ్మ, సర్పంచ్ షంషీర్‌బాషా, ఎంపీటీసీ అపర్ణ, మాజీ ఎంపీటీసీ రమేష్‌బాబు, నేతలు శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, గిరిబాబు, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

కుంబార్లపల్లెలో..

వి.కోట: మండలంలోని కుంబార్లపల్లె పంచాయతీ గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ శుభాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను, సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఎంపీపీ యువరాజు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, కుంబార్లపల్లె పంచాయతీలో జగనన్న ప్రభుత్వం రూ 23.21కోట్లతో అభివృద్ధి, సంక్షేమానికి వ్యయం చేసిందన్నారు. జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ గౌస్, పార్టీ మండల కన్వీనర్ బాల గురునాథ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీరాములరెడ్డి, ఎంపీటీసీ మురుగేష్, మహిళా మండల అధ్యక్షురాలు శశికళ, పంచాయతీ కన్వీనర్ అయాత్‌బాషా, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ షామీర్, నాయకులు సురేంద్ర, మురళి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

పాలంపల్లెలో..

పుంగనూరు: మండలంలోని పాలెంపల్లెలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్లను పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు, నీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రతి గ్రామానికీ ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. ఇంటింటికీ కొళాయిలు వేసే కార్యక్రమానికి పూనుకున్నామన్నారు. ఈ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మళ్లీ వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, పార్టీ నాయకులు కుమార్ రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, బాబ్‌జాన్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో...

మున్సిపాలిటిలోని నానబాలవీధి సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా నిర్వహించారు. డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేసి, బుక్‌లెట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. వైస్ చైర్మన్లు నాగేంద్ర, లలిత, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, కౌన్సిలర్లు కిజర్‌ఖాన్, అర్షద్ అలీ, సాజిదాబేగం, రేష్మా, భారతి, పార్టీ నాయకులు రాజేష్, ఇర్ఫాన్, సురేష్, అమ్ముకుట్టి, అస్లాంమురాధి, నూర్ పాల్గొన్నారు.